ప్రజాశక్తి
మంగళవారం 5 సెప్టెంబర్ 2023
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

'కవగుంట'లో
గిరిజనుల భూములకు ఎసరు

- జగనన్న భూ సర్వేలో డి పట్టాదారుల పేర్లు తొలగింపు
- కొత్తగా పలువురి పేరిట భూమి నమోదు
- లబోదిబోమంటున్న పేదలు
- అధికార పార్టీ పెద్దలతో రెవెన్యూ సిబ్బంది కుమ్మక్కు

2

గాజువాక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

అనకాపల్లిలో వినతిపత్రం అందజేస్తున్న లోకనాథం, తదితరులు

దద్దరిల్లిన ప్రభుత్వ కార్యాలయాలు

◆ పాలకుల భారాలపై ఎక్కడికక్కడ సిపిఎం ధర్నాలు ◆ భారీగా తరలివచ్చిన ప్రజానీకం

పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలని, అధిక ధరలను అరికట్టాలని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యాన విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని ప్రభుత్వ కార్యాలయాల ఎదుట సోమవారం ధర్నాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజానీకం హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ పెద్దపెట్టున నినదించారు. అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, విశాఖలోని గాజువాకలో జరిగిన కార్యక్రమంలో పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడారు

మాట్లాడుతున్న కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్

క్రూయిజ్ టూరిజానికి గమ్య స్థానంగా విశాఖ

▶ వార్త మెయిన్‌లో..

బిజెపి పాలనలో ప్రభుత్వ రంగం నిర్వీర్యం

▶ వార్త 2లో..

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా తోటి ఉపాధ్యాయులకు, సిబ్బందికి, మా హృదయపూర్వక శుభాకాంక్షలు

అనకాపల్లి పైడిరాజు – గౌరవ అధ్యక్షులు
దాసరి నాగేశ్వరరావు – అధ్యక్షులు
రొంగలి ఉమా – సహాధ్యక్షులు
ఎం.రామకృష్ణ – సహాధ్యక్షులు
టి.ఆర్.అంబేద్కర్ – ప్రధాన కార్యదర్శి
కొత్తపల్లి రాంబాబు – కోశాధికారి

కార్యదర్శులు: చుక్క సత్యం, సామా రాజులు, ఉప్పాడ రాము, రియాజ్ అహ్మద్, ఆవగడ్డ సత్యకళ

ఎం.రవిబాబు – ఆడిట్ కమిటీ కన్వీనర్
రాష్ట్ర కౌన్సిలర్లు: తడాన అప్పారావు, వంగా రామలక్ష్మి, ఎస్.ఎస్.నాగమణి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

UTF విశాఖ జిల్లా కమిటీ

Happy Teachers Day Greetings...
MVR Degree College
1st DEGREE COLLEGE IN GAJUWAKA
Known for its Discipline & NAAC Accredited
Introducing 4 Years Honours
Most Job Oriented Courses from This Academic Year
Phase II Registrations & Web Options
for Degree from 4-9-2023 to 8-9-2023

Courses:
B.Sc., Food Science & Technology
B.Sc., DATA Science
B.Sc., Artificial Intelligence
B.Sc., Computer Science
BCA BBA
BCom. Computer Application
B.Sc., Electronics
B.Sc., Human Genetics
B.Sc., Maths
B.Sc., Physics
B.Sc., Chemistry
B.Sc., Botany
B.Sc., Zoology
B.Sc., Statistics
B.Sc., Microbiology
B.Sc., Biochemistry
B.Sc., Bio Technology
B.Sc., Bioinformatics

PG Courses Offered
MSc., Organic & Analytical Chemistry
MSc., Microbiology / Botany
MSc., Applied mathematics

Campus Recruitment Training (CRT) ద్వారా Arithmetic, Reasoning & Soft Skills ప్రతిరోజు చెప్పబడును.
Dr. V.Rama Rao Secretary & Correspondent
SHRAMIKANAGAR, GAJUWAKA, VSP-26.
Cell : 9866661134, 35, 36

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ZPH School JALLURU & STAFF
ZPH School Kotauratla (Girls) & STAFF
ZPH School K.Venkatapuram & STAFF
ZPH School Pamulavaka & STAFF
Govt. High School Kotauratla & STAFF
MPUP School Kodavatipudi & STAFF
MPUP School P.K.Palli & STAFF
MPUP School Annavarama & STAFF
MPUP School Kothathangedu & STAFF
MPUP School Chowduvada & STAFF
MPUP School Panduru & STAFF
MPUP School Ramachandrapuram & STAFF
MPUP School Yendapalli & STAFF
MPP School Pamulavaka & STAFF
MPP School K.Venkatapuram & STAFF
MPP School Lingapuram & STAFF
MPP School Ramchandrapalem & STAFF
MPP School P.Gottivada & STAFF
MPP School P.Ramannapalem & STAFF
KGBV School Kotauratla & STAFF
MPUP School Bodapalem & STAFF
MPP School Bheemireddypalem & STAFF
MPP School Kothuru Post & STAFF
MPP School Neeligunta & STAFF
MPP School G.Sanysirajupalem & STAFF
MPP School Ramannapalem & STAFF
MPP School Chinaboddepalle & STAFF
MPP School Ratchapalli & STAFF
MPP School Sunkapur & STAFF
MPP School Gavarapeta & STAFF
MPP School Rajagopalapuram & STAFF
MPP School Kailasapatnam & STAFF
MPP School Thadparthi & STAFF
MPP School Thadapatri J Peta & STAFF
MPP School Allimiyyapalem & STAFF
MPP School Mulagala Lova & STAFF
MPP School Retnalapalem (SC) & STAFF

మండల విద్యాశాఖ మరియు సిబ్బంది
కోటవురట్ల మండలం, అనకాపల్లి జిల్లా

నివాళ్లర్పిస్తున్న స్థానికులు, జర్నలిస్టులు

సురేష్ శాంతోకు ఘన నివాళి

ప్రజాశక్తి - మాడుగుల :మాడుగులలో సీనియర్ పాత్రికేయులు, ప్రజాశక్తి విలేకరి సురేష్ శాంతో అకాలమరణంపై మాడుగులలో పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి మాడుగుల బస్‌స్టాండ్ ఆవరణలో బస్ షెల్టర్‌లో సురేష్ శాంతో చిత్రపటానికి పూలు జల్లి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు. పుట్టా గంగయ్య, రొబ్బా మహేష్, పాలకుర్తి సురేష్ కుమార్, పుట్టా బలరాం, మరువాడ ఈశ్వరరావు, ఢిల్లీ నానాజీ, బైరా శ్రీనివాసరావు, గౌరీపట్నం మహేష్ కుమార్, మణికంఠ. లక్కీడపు సుందరరాజు, కుంచా మధు, జాగాని ఈశ్వరరావు, కొప్పాక రాంకి. తాళపు రెడ్డి నాగచంద్ర. ఆంధ్రజ్యోతి తాకాసి శ్రీను, లీడర్ సురేష్, మంచాల శివ, చల్లా రామస్వామి పాల్గొన్నారు.

బిజెపి పాలనలో ప్రభుత్వ రంగం నిర్వీర్యం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యమయ్యాయని పలు ప్రజా సంఘాల నాయకులు అన్నారు. .స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన రిలే దీక్షలు సోమవారానికి 888వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఎఐటియుసి, ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్, మహిళా సమాఖ్య, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.శ్రీను, యు.నాగరాజు, ఎఐవైఎఫ్ అధ్యక్షులు కె.అచ్యుత రావు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎం.ఎ.భేగం, డిహెచ్‌పిఎస్ ప్రధాన కార్యదర్శి జి.రాంబాబు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం.మన్మధరావు మాట్లాడారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్లలో అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని అన్నారు. కార్మికవర్గం మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు అనేక ఇబ్బందులు సృష్టించి నష్టాల సాకుతో అమ్మేయడానికి కుట్ర పన్నుతోందన్నారు. ఈ క్రమంలో రానున్న ఎన్నికల్లో బిజెపిని ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు డి.కిరణ్, బి.ప్రకాష్, ఎ.జనార్ధన్, ఎన్.మధు రెడ్డి, కె.రమణ, కె.వనజాక్షి, ఎ.దేవుడమ్మ, జి.జయ పాల్గొన్నారు.

చంద్రబాబు బండారాన్ని ఇడి బయటపెట్టాలి

- రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక నేరాల విషయంలో ఇడి జోక్యం చేసుకోవాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ డిమాండ్ చేశారు. ఆర్థిక నేరాలలో అడ్డంగా దొరికిపోయినా, తాను ఇంకా నిజాయితీపరుడనంటూ చంద్రబాబు తప్పించుకు తిరుగుతున్నాడని అన్నారు. సోమవారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఆర్థిక నేరాలను అంకెలతో సహా ఆదాయ పన్ను శాఖ అధికారులు రుజువు చేసినా వాటితో తనకు సంబంధం లేదని ఆయన బుకాయించడం విడ్డూరంగా ఉందని అన్నారు. దేశంలోని ఏ రాజకీయ నాయకునిపైనా లేనన్ని అవినీతి ఆరోపణలు, కుంభకోణాలు చంద్రబాబుపైనే ఉన్నాయన్నారు. ఏలేరు, స్టాంపుల కుంభకోణాలలో బాబు హస్తం ఉందని అనేకసార్లు రుజువైందని చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో చంద్రబాబు అధికారులను, మంత్రివర్గాన్ని తప్పుదోవ పట్టించి సుమారు రూ.350 కోట్లను కొట్టేశారని ఆరోపించారు.

జగన్ ఇంటికి వెళ్లడం తథ్యం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఒక్క ఛాన్స్ అంటూ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో గెలిచి ఏర్పాటు చేసిన ప్రభుత్వం నాలుగేళ్లలోనే ప్రజల విశ్వాసాన్ని పొందలేకపోయిందని టిడిపి దక్షిణ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ అన్నారు. సోమవారం 36వ వార్డు మంగీలాల్ వీధి, టౌన్ కొత్త రోడ్డు గన్నేరు వీధి పరిసర ప్రాంతాలలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీపై ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రానున్న ఎన్నికలలో జగన్ ఇంటికి వెళ్లడం తథ్యమని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి లక్ష్మి, వార్డు అధ్యక్షులు కె.గణపతి, బూత్ అధ్యక్షులు రెడ్డి రమణ, సిహెచ్.బాబూరావు, త్రినాధ్, ఈశ్వరరావు, కె.కుమారి, ఆదిలక్ష్మి, కర్రి మణి, దేవి, భద్రరావు, వెంకటలక్ష్మి, రేయి రాము, శ్రీనివాస్, చంద్రకళ, బృందావతి దేవి పాల్గొన్నారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రతి ఏటా వలే ఈసారీ శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలను తమ సంస్థ ఆధ్వర్యంలో నగరంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు హరే కృష్ణ మూమెంట్ విశాఖపట్నం నిర్వాహకులు యదురాజా దాస తెలిపారు. సోమవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం 10 గంటల నుంచి బీచ్ రోడ్డులోని సబ్ మెరైన్ మ్యూజియానికి ఎదురుగా ఉన్న ఎయు కన్వెన్షన్ సెంటర్‌లో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. రాత్రి 9 గంటల నుంచి మహా అభిషేక కార్యక్రమం ఉంటుందన్నారు. గంభీరంలోని హరే కృష్ణ వైకుంఠంలోనూ కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు.

'కవగుంట'లో గిరిజనుల భూములకు ఎసరు

జగనన్న భూ సర్వేలో డి పట్టాదారుల పేర్లు తొలగింపు - కొత్తగా పలువురి పేరిట భూమి నమోదు

లబోదిబోమంటున్న పేదలు - అధికార పార్టీ పెద్దలతో రెవెన్యూ సిబ్బంది కుమ్మక్కు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

'భూ రికార్డులు సరిగాలేకపోతే ఎన్ని ఇబ్బందులు వస్తాయో చూస్తున్నాం. మనం కష్టపడి సంపాదించిన ఆస్తిని మన పిల్లలకు ఇవ్వాలనుకుంటాం. తీరా మన పిల్లలకు ఇచ్చే సమయానికి గద్దల్లా వేరెవరో తస్కరిస్తే, ఆ బాధ ఎలా వుంటుందో ఆలోచించడానికి కూడా కష్టంగా ఉంటుంది. ఇలాంటి పరిస్థితులను పూర్తిగా మార్చేందుకు సమగ్ర భూ సర్వే దిశగా వేగంగా అడుగులు వేశాం. తద్వారా ఎలాంటి సివిల్ వివాదాలకూ, లంచాలకూ, కబ్జాలకూ తావులేకుండా చేస్తాం' - శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో రైతులకు హక్కు పత్రాల పంపిణీ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నమాటలివి. కానీ క్షేత్రస్థాయిలో ఆచరణ భిన్నంగా ఉంది.

చోడవరం నియోజకవర్గంలోని రావికమతం మండలం కవగుంటలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష పథకం కింద చేపట్టిన భూముల రీ సర్వేలో అనేక మతలబులు చోటుచేసుకున్నాయి. స్థానిక పెద్దలు, రెవెన్యూ సిబ్బంది ఏకమై హక్కుదారులను మార్చేసి కొత్తవారి పేర్లను నమోదు చేశారన్న విమర్శలున్నాయి. డి పట్టా పొంది, సాగులో వుండి, పట్టాదారు పాస్‌పుస్తకం కలిగి వున్న కొంతమంది గిరిజనులు, పేదల పేర్లు రీ సర్వే తరువాత తయారుచేసిన రికార్డ్స్ ఆఫ్ రైట్స్‌లో కనిపించకపోవడంతో వారంతా లబోదిబోమంటున్నారు. ఎన్నో ఏళ్లుగా సాగుచేస్తున్న తమ పేర్లను తొలగించి, సాగులోలేని వారి పేర్లు రికార్డుల్లో నమోదు చేసినట్లు గిరిజనులు, పేదలు చెబుతున్నారు. కవగుంటకు చెందిన భగత తెగ గిరిజనులు, పేదలకు కొన్నేళ్ల క్రితం ప్రభుత్వం మంజూరు చేసిన డి పట్టా భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలున్నాయి. పట్టా భూములను చదును చేసుకొని జీడి, మామిడి తోటలు పెంచుకున్నారు. ఇతర పంటలు సాగుచేస్తున్నారు. ఫలసాయం పొందుతున్నారు. భూముల రీ సర్వేలో గిరిజనుల వాస్తవ విస్తీర్ణం కంటే తక్కువ చూపించడం, పట్టాదార్ల పేర్లను తొలగించడం, స్థానికేతరులు, స్థానిక నాయకుల పేర్లు రికార్డులో నమోదు చేయడంతో అన్యాయం జరిగిన వారంతా ఇపుడు న్యాయం కోసం రావికమతం తహశీల్దార్, రెవెన్యూ అధికారుల కార్యాలయాల చుట్టూ తిరగడంతో పేర్లు తారుమారు వ్యవహారం వెలుగుచూసింది.

2004 అక్టోబర్ 31న గిరిజనుడైన రొబ్బా చిన వెంకటస్వామిదొరకు కవగుంట సర్వే నెంబరు 89.52లో 1.17 సెంట్లు, 89-7లో 90 సెంట్లు, 89.35లో నాలుగు సెంట్లు, 89.47లో 1.28 సెంట్లు, 89.46లో 1.35 సెంట్లు మొత్తం 4.74 సెంట్లులో ప్రభుత్వం డి పట్టా మంజూరు చేసింది. రీ సర్వే తరువాత సర్వే నెంబర్ 89.52లో 1.487 సెంట్లు, 89.7లో 0.135 సెంట్లు, 89.35లో 0.298 సెంట్లు, 89.47లో 0.762 సెంట్లు, 89.46లో 0.828 సెంట్లు నమోదుచేయడంపై వెంటకస్వామిదొర కుటుంబ సభ్యులు తప్పుపడుతున్నారు. వాస్తవ భూమి కంటే రికార్డులో 1.23 సెంట్లు తక్కువ చూపించడంతో సరిచేయాలని వారు కోరుతున్నారు.

రొబ్బా ఎరకన్నదొరకు సర్వే నెంబరు 62-17లో ప్రభుత్వం 46 సెంట్లులో డి పట్టా మంజూరు చేసింది. ఎరకన్నదొర చనిపోయాక అతని కుమారుడు నాగరాజు పేరిట 1బిలో నమోదు చేశారు. 1989 జూన్ 11న జారీచేసిన పట్టాదారు పాస్‌పుస్తకంలోనూ నమోదుచేశారు. రీ సర్వే తరువాత తాజా రికార్డులో సర్వే నెంబర్ 62-17లో నాగరాజు పేరు లేదు. 0.454 సెంట్లు ప్రభుత్వ భూమిగా వుంది. నాగరాజు భార్య రమణమ్మకు సర్వే నెంబర్ 62-30లో 1.72 సెంట్లులో డి పట్టా మంజూరైంది. 2013 డిసెంబరు 19న ఈమె పేరిట పాస్‌పుస్తకం మంజూరైంది. సర్వే తరువాత ఈమెకు ఇచ్చిన సర్వే నెంబరులోని భూమి ప్రభుత్వ భూమిగా వుంది. భర్త, భార్యలైన నాగరాజు, రమణమ్మ సాగులో ఈ పట్టా భూమివుంది. జీడి మామిడి తోటలు పెంచుకున్నారు. రీ సర్వే తరువాత వీరిపేరున పట్టా భూమి కనిపించకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు.

స్థానికేతరుడైన గిరిజనేతరుడు, మాజీ ఉద్యోగి అయిన అల్లాడ వెంకటశివరావు కుటుంబ సభ్యుల పేరిట ప్రభుత్వ భూమి అసైన్ చేసినట్లు రికార్డులో నమోదు చేశారు. సర్వే నెంబరు 64-1లో అల్లాడ వెంకటశివరావు పేరిట 1.92 సెంట్లు, సర్వే నెంబర్ 61-1లో అల్లాడి కుసుమలత పేరిట 2.287 సెంట్లు, ఇదే సర్వే నెంబర్‌లో అల్లాడి చంద్రశేఖర్ పేరిట 0.119 సెంట్లు, 61-2లో అల్లాడ వెంకటశివరావు పేరిట 1.964 సెంట్లు నమోదుచేశారు.



1బిలో నమోదైన నాగరాజు భూమి

1322	1322	61-2	1.964		Govt Land	Govt.Land Alloted, Assigned (D-Patta), Agriculture	Dry	-	1226	అల్లాడ వెంకట శివరావు / కొండలరావు	అల్లాడ వెంకట శివరావు / కొండలరావు	1.964	Assignment

అల్లాడ వెంకట శివరావు పేరిట నమోదు చేసిన భూమి

కెజిహెచ్ నుంచి ఛత్తీస్‌గఢ్ వ్యక్తి అదృశ్యం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : చికిత్స నిమిత్తం కెజిహెచ్‌లో చేరిన ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వ్యక్తి అదృశ్యం కావడంతో ఆయన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి కథనం మేరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర బిలయ్స్ జిల్లా మలడ గ్రామానికి చెందిన శశిభూషణ్ కొన్నేళ్లుగా మతిస్థిమితం లేకపోవడంతో అటుఇటూ తిరుగుతుండేవాడు. ఈ నేపథ్యంలో ఆయనను చికిత్స నిమిత్తం గత నెల 31న కెజిహెచ్‌లోని న్యూరో వార్డులో ఆయన కుటుంబ సభ్యులు చేర్పించారు. చికిత్స పొందుతూ ఆయన అక్కడివారెవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయాడు. ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించారు. శశిభూషణ్ చామనఛాయ రంగులో ఉంటాడని, కెజిహెచ్‌లో తప్పిపోయిన సమయంలో ఫుల్ హేండ్స్ కాఫీ కలర్ చొక్కా ,గ్రే కలర్ ఫ్యాంటు ధరించి ఉన్నాడని, ఎడమ కన్నుపై నాలుగు కుట్లు కనిపిస్తాయని తెలిపారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
విశాఖపట్నం బ్రాంచి ఆఫీసులు -
NAD కొత్తరోడ్, Opp.భాష్యం స్కూల్ రోడ్డు, గోపాలపట్నం.
-లలిత ప్లాజా, ఫస్ట్‌ఫ్లోర్, బోయ్‌లండన్ షాప్ వెనుక, ద్వారకానగర్.
- బిసి కాలనీ, బాలాజీనగర్, దుర్గమ్మ గుడిదగ్గర, అరిలోవ.
- హెరిటేజ్ సూపర్‌మార్కెట్ ఎదురు, అనకాపల్లి రోడ్డు, నర్సీపట్నం
-1st ఫ్లోర్, సీతారామనగర్, బిసి రోడ్, న్యూగాజువాక.
బంగారు వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-09-2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1514.06 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.
ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
VIZAG AREA CELL NO- 8919239576

మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
S.O.P. 3/2023
Between:
Pentakota Uma Maheswari ...Petitioner
And:
Kavya Engineering Works and Supplies Industrual Estate, Kanchrapalem, Visakhapatnam ...Respondent
జనరల్ నోటీసు
ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటిషనును, యిందలి పిటిషనరు సెక్షను 372 of Indian Succession Act ప్రకారం Succession Certificateను ఇప్పించమని కోరుచూ పై కోర్టులో సదరు పిటిషను దాఖలు చేయగా పై కోర్టు వారు సదరు పిటిషనును 20-9-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజున ఎవరికైనాను ఎటువంటి ఆక్షేపణలున్న యెడల పై కోర్టు వారి ఎదుట పై తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలియపర్చుకోనవలెను. లేనియెడల మీ పరోక్షము నందు తీర్మానించుడమగునని యిందుమూలంగా తెలియపర్చడమైనది.
బి.ఎన్.దుర్గారావు
అడ్వకేట్, అనకాపల్లి.

NOTICE
In the Honourable Court of the Senior Civi Judge : Vizianagaram
E.A.No: 470/2016 E.P.No: 38/16
O.S.No: 04/2026
Between:
Tirukkachi Rajya Lakshmi ....Petitioner/DHR/Plaintiff
And:
Rudrabatla Annapurna and 4 others .....Respondents/JDR's/Defendants
To
R1) Rudrabatla Annapurna, W/o late Venkatagorishwara Ramasastri, Residing at Amma Apartments, 5th flor, CBM Compound, Visakhapatnam.
R3) Rudrabatla Ramkumar, S/o late V.G.R. Sastri, - Rest - ditto -
R4) Dr. Rudrabatla Krishna, S/o late V.G.R. Sastri, - Rest - ditto -
పై నెంబరు పిటిషన్‌లో R1, R3, R4 Respondents/JDR's/Defendants అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీరు తీసుకోవడం లేదు. కావున మీకు ఈ పేపరు పబ్లికేషను ద్వారా నోటీసులు జారీ చేయడమైనది. సదరు కేసు తేది 25-09-2023దీన పై కోర్టులో వాయిదా ఉన్నది. కావున తే 25-09-2023దీన ఉదయం గం॥ 10-30ని॥లకు మీరు కాని లేదా మీ తరుపు వకీలు గారు కానిపై కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనిచో మీపై కేసు మీ పరోక్షమందు తీర్మానించుదురని ఈ పేపరు పబ్లికేషను ద్వారా మీకు తెలియజేయడమైనది.
A.N.V.Anjani Kumar, Advocate
D.No.5-1-15, Opp.old Maharaja Hospital, Near SBI Main Branch, Vizianagaram-535001, cell: 9440123159

టీచర్లకు మూడు నెలలుగా

జీతాలు ఇవ్వకుండా గురుపూజోత్సవమా?

యుటిఎఫ్

ప్రజాశక్తి-అనకాపల్లి, ఆనందపురం

మూడు నెలలుగా గురువులకు జీతాలు చెల్లించకుండా, గురువులను గౌరవిస్తున్నామనే పేరుతో అధికారికంగా సెప్టెంబర్ 5వ తేదీన గురుపూజోత్సవం నిర్వహించడం సరికాదని యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం కేడర్ స్ట్రెంత్ నెపంతో జూన్ నెలలో ట్రాన్స్‌ఫర్ అయిన ఉపాధ్యాయులకు నేటికీ జీతాలు చెల్లించకుండా ఉండడం చాలా శోచనీయమన్నారు. పాత ఉపాధ్యాయులకు కూడా అదే నెపంతో నాలుగు నెలలుగా జీతాలు చెల్లించలేదని వాపోయారు. జీతాలు లేకుండా ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్నా ఉపాధ్యాయులకు ఆనందం ఉండదన్నారు. మరో పక్క ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ రోజుకో జిల్లాలో పర్యటిస్తూ ఉపాధ్యాయులను నోటికి వచ్చినట్లు దూషిస్తున్నారని, ఉపాధ్యాయులను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు. మరో వైపు ఉపాధ్యాయులకు బోధనేతర పనులు పురమాయిస్తూ, చదువు చెప్పే సమయాన్ని అధికారులు వృథా చేస్తున్నారని తెలిపారు. పారదర్శకత, నిజాయితీ అని మాటలు వల్లె వేసే ప్రభుత్వం, ఇబ్బడి ముబ్బడిగా ఉపాధ్యాయులను అక్రమంగా ట్రాన్స్‌ఫర్ చేయడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం సంవత్సరానికోసారి గౌరవిస్తూ సంవత్సరం అంతా అవమాన పరిచడం సరికాదని చిన్నబ్బాయి అభిప్రాయపడ్డారు.

విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం

ఆనందపురం : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ 117 కారణంగా విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టిఆర్.అంబేద్కర్ పేర్కొన్నారు. 3, 4, 5 తరగతుల విలీనం వల్ల ప్రాథమిక పాఠశాలలు బలహీన పడ్డాయని తెలిపారు. ఉపాధ్యాయులకు 3 నెలలుగా జీతాలు చెల్లించకుండా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం సిగ్గు చేటని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను దోషులుగా సమాజంలో చిత్రీకరించుచున్నారని ఆరోపించారు. ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టించి నిరాశ నిస్పృహలకు గురి చేస్తుందని పేర్కొన్నారు. ఈ విధానాన్ని తక్షణమే విడనాడి ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని డిమాండ్‌చేశారు.



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న అరుణ

బోని ఉపసర్పంచ్‌గా అరుణ

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం బోని పంచాయతీ ఉపసర్పంచ్‌గా ఎన్నింటి అరుణ ఎన్నికయ్యారు. ఈ పంచాయతీలో ఉప సర్పంచ్ పదవిని రెండున్నరేళ్ల చొప్పున పంచాలని ముందుగానే నిర్ణయించడంతో 5వ వార్డు మెంబర్ మద్దిల దేవి ఉప సర్పంచ్‌గా పనిచేశారు. ముందుగా అనుకున్న ప్రకారం పదవీకాలం పూర్తి కావడంతో రాజీనామా చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి గంగరాజు ఆధ్వర్యాన పోటీ నిర్వహించగా 1వ వార్డు మెంబర్ ఎన్నింటి అరుణను ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. అరుణను భీమిలి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, సర్పంచ్ గోని అప్పలకొండ సన్యాసినాయుడు, ఎంపిటిసి బోని పార్వతి అభినందనలు తెలిపారు.

స్పందనకు 2 అర్జీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము స్పందనలో వినతులు స్వీకరించారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి రెండు అర్జీలు అందాయి. వీటిని తదు పరి చర్యల నిమిత్తం సంబంధిత విభాగాల అధికారులకు పంపించినట్లు జోనల్ కమిషనర్ రాము తెలిపారు.

6 నుంచి ఇస్కాన్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు

ప్రజాశక్తి -మధురవాడ : ఇస్కాన్‌లో ఈ నెల 6, 7, 8 తేదీల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు అధ్యక్షులు సాంబదాస్ ప్రభు తెలిపారు. బుధవారం సాయంత్రం 5 గంటల నుంచి మాయాపూర్ భక్త బృందంచే భజన, కృష్ణ లీల తెలుగు ప్రవచనం, 6.30 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, ఉట్లోత్సవం, విచిత్ర వేషధారణలు, సోలో డాన్స్, గ్రూపుడాన్స్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అయ్యన్నను కలిసిన తెలుగు యువత అధ్యక్షులు

ప్రజాశక్తి- తగరపువలస : టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడును సోమవారం ఆయన నివాసంలో జివిఎంసి ఒకటో వార్డు తెలుగు యువత అధ్యక్షులు గరే సదానంద కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు యువత కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజా ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక ఆదర్శనగర్ ఇఎస్ఐ ఆసుపత్రి సమీపంలో నిర్మించిన రాజా ఆసుపత్రిని విజయనగరం ఆంధ్రా చిల్డ్రన్ ఆసుపత్రి వైద్యులు జివి.శేషగిరి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజా ఆసుపత్రి యజమాని, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బి.వెంకటేష్‌ను అభినందించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముత్తంశెట్టి మహేష్, పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు, జివిఎంసి కో-ఆప్షన్ సభ్యులు కొప్పల ప్రభావతి, మాజీ కౌన్సిలర్ కొప్పల రమేష్, పార్టీ రెండో వార్డు ఇన్‌ఛార్జి ఎస్.సరళారాణి, 1, 2 వార్డుల అధ్యక్షులు జగుపిల్ల ప్రసాద్, సిహెచ్ భాస్కరరెడ్డి, ఎస్ఎల్ఎస్ ఫంక్షన్ హాల్ ప్రొప్రైటర్ రంగూరి సీతారామ దొర, శ్రీ మణికంఠ స్వీట్స్ అండ్ బేకరీ యజమాని ఎ నాగరాజు, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

రాజా ఆసుపత్రిని ప్రారంభిస్తున్న డాక్టర్ శేషగిరి

ఉచిత వైద్య శిబిరంలో విస్తృత సేవలు

రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : రుషికొండ గీతం ఆసుపత్రి ఆధ్వర్యాన స్థానిక గంట స్తంభం వద్ద సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు, సిబ్బంది విస్తృతంగా సేవలందించారు. పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. వైద్యులు దశరథ్, గణేష్, సువర్ణాంజలి, మౌర్య, లావణ్య, చిన్మయి, పరేష్, దాస్ వైద్య పరీక్షలు చేశారు. క్యాంప్ కో-ఆర్డినేటర్ రాజశేఖర్, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, జి.పోలిరాజు, కె.అప్పన్న పాల్గొన్నారు.

261 మందికి నేత్ర పరీక్షలు

ప్రజాశక్తి -ఆనందపురం : శొంఠ్యాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గండిగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోసెస్ ఐ బ్యాంక్, మదర్ థెరిసా ఎవర్ గ్రీన్ ట్రస్ట్ ఆధ్వర్యాన విశాఖ ఐ బ్యాంక్ సహకారంతో విద్యార్థులకు ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. శొంఠ్యాం, గండిగుండం పాఠశాలలో 261 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు లెంక రాంబాబు హాజరై మాట్లాడారు. సర్వేంద్రియాలలో నయనం ప్రధానమైనవని, వాటిని చక్కగా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి స్పై స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ విశాఖపట్నం జిల్లా ఉపాధ్యక్షులు బొద్దపు బంగారురాజు, ఇన్‌ఛార్జి హెచ్ఎం. నరసింహం (చందు), గండిగుండం పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం రాధాకృష్ణ, మదర్ థెరిసా ఎవర్ గ్రీన్ ట్రస్ట్ ఫౌండర్, ప్రెసిడెంట్ ప్రసాదరావు, పాల్, విశాఖ ఐ హాస్పిటల్ ఇన్‌ఛార్జి చందు, పిడీ కన్నారావు, ఉపాధ్యాయులు రమేష్, యోగా టీచర్లు కట్టమూరి బాలబాను, ఎర్ర నర్సింగరావు, గండిగుండం కమిటీ చైర్మన్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

15న విజయవాడలో సమర శంఖారావం

ప్రజాశక్తి - అనకాపల్లి : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 15న విజయవాడలో సమర శంఖారావం నిర్వహిస్తున్నట్లు బాధితుల సంఘం నేతలు తెలిపారు. సోమవారం కోడిగంటి గోవిందరావు భవన్లో శంఖారావ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం అనకాపల్లి జిల్లా గౌరవాధ్యక్షులు వైఎన్.భద్రం, అధ్యక్షులు కర్ణం మాణిక్యాలరావు, కార్యదర్శి మొల్లేటి గోపాల రమణ, జెర్రిపోతుల దుర్గారావు, పొలమరశెట్టి శేషు, చిన్నఅప్పారావు, శంకర్రావు తదితరులు మాట్లాడుతూ తాను అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు నెలలు లోపు మొత్తం బాధితులందరికీ డిపాజిట్లు వడ్డీతో సహ చెల్లిస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి, నాలుగున్నర సంవత్సరాలు గడిచినా నేటికీ న్యాయం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తానని నమ్మబలికి ఇంతవరకు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో అధిక సంఖ్యలో అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

జలాశయంలో బోటు బోల్తా : ఒకరు మృతి

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని రైవాడ జలాశయంలో బోటు బోల్తా పడిన సంఘటనలో రైవాడ గ్రామానికి చెందిన చల్లా వెంకట జోగారావు (43) మృతి చెందాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం... ఈ నెల 2న శనివారం మధ్యాహ్నం జలాశయం అవతల ఉన్న పొలంలోకి బోటుపై వెళుతుండగా, ఆ సమయంలో భారీ ఈదురుగాలులు కారణంగా బోటు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో జోగారావు జలాశయంలో పడి గల్లంతయ్యాడు. శనివారం రాత్రికి ఇంటికి రాకపోవడంతో అతడి ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు రెండు రోజులుగా గాలింపు చేపట్టారు. సోమవారం తెల్లవారుజామున జలాశయంలో జోగారావు మృతదేహం లభ్యమైంది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య పైడిరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దేవరాపల్లి ఎస్ఐ డి.నాగేంద్ర తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఐదు వాహనాలు ధ్వంసం

- ఐదుగురికి స్వల్ప గాయాలు

ప్రజాశక్తి-చోడవరం: విద్యుత్ శాఖ వాహన డ్రైవరు నిర్లక్ష్యం వలన ఒక ఆటో, ఐదు వాహనాలు ధ్వంసం అవడంతో పాటు, ఐదుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన సోమవారం గోవాడ మెయిన్ రోడ్డు స్టేట్ బ్యాంకు వద్ద చోటుచేసుకుంది. విద్యుత్ శాఖకు చెందిన బొలెరో వాహనం స్టేట్ బ్యాంకు ముందు ఉంచిన ఒక ఆటో, 5 ద్విచక్ర వాహనాలను ఢీకొట్టింది. దీంతో పరిసర ప్రాంతాల్లో ఉన్న ఐదుగురు వ్యక్తులు స్వల్పంగా గాయపడ్డారు. వారిని చోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. వాహన డ్రైవరు నిర్లక్ష్యంగా నడపడంతో సంఘటన చోటుచేసుకుందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. బీభత్సానికి కారణమైన డ్రైవర్ చోడవరం పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. దీనిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ఎగువపేటకు చెందిన డిగ్రీ విద్యార్థి ఆదివారం అర్ధరాత్రి బాత్ రూమ్‌లో ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. ఎస్ఐ భరత్ కుమార్ రాజు కథనం ప్రకారం... ఎగువపేటకు చెందిన దూడ నూకరాజు (20) స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి కామ్ చదువుతున్నాడు. చెడు అలవాట్లకు బానిసయ్యాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తరచూ మందలించేవారు. దీంతో మనస్తాపం చెందిన నూకరాజు ఇంట్లో బాత్ రూమ్‌లో హుక్కుకు చీరతో ఉరేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. తల్లి దండ్రులు గమనించి వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. ఎస్ఐ భరత్ కుమార్ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చౌడవాడలో చోరీ

ప్రజాశక్తి -కోటవురట్ల: మండలంలోని చౌడవాడలో సోమవారం దొంగతనం కేసు నమోదైంది. గ్రామ శివారు కోళ్ల ఫారం వద్ద సేనాపతి నాగమణి అనే మహిళ వద్దకు ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చారు. కోళ్ల దాన వివరాలు తెలుపుతున్నట్లు నటించి ఇద్దరు దుండగులు ఆమె మెడలో మూడున్నర తులాల బంగారు గొలుసు అపహరించక పోయారు. ఈ మేరకు బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో స్థానిక ఎస్సై నారాయణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

చేనేత మహిళలకు ఉపాధి కల్పించాలి

ప్రజాశక్తి-తగరపువలస : గాజువాక నియోజకవర్గంలోని ఎపిఐఐసి అపెరల్ పార్కు వస్త్ర పరిశ్రమలు మూసివేస్తున్న నేపథ్యంలో అందులో ఏళ్ల తరబడి పనిచేస్తున్న చేనేత మహిళా కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందనలో జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం ప్రతినిధులు కలెక్టర్ డాక్టర్ మల్లికార్జునకు వినతి పత్రం అందజేశారు. అపెరల్ పార్కు వస్త్ర పరిశ్రమ మూసివేసిన అనంతరం సంబంధిత సముదాయాన్ని అద్దెకు ఇస్తున్నారని పేర్కొన్నారు. మూసివేసిన పరిశ్రమల యాజమాన్యాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి గాజువాక నియోజక వర్గంలో ఉన్న స్థానిక మహిళా కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షులు గిడుతూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తెడ్డాపు అప్పారావు, ఉపాధ్యక్షులు గంగరాజు, గాజువాక నియోజకవర్గ అధ్యక్షులు కోడి శ్రీను, ప్రధాన కార్యదర్శి కోడి గోవిందరాజు, కమిటీ సభ్యులు ఎస్.సన్యాసిరావు, కె.దేముళ్ల పాల్గొన్నారు.

52వ వార్డులో పనులను పరిశీలిస్తూ సూచనలిస్తున్న శ్రీధర్

52వ వార్డులో జియ్యాని శ్రీధర్ పర్యటన

ప్రజాశక్తి-వేపగుంట : జివిఎంసి 52వ వార్డులో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ సోమవారం అధికారులతో కలిసి ఆకస్మికంగా పర్యటించారు. ఉడా లే-అవుట్ వినాయకుడి ఆలయం ప్రక్కన ఉన్న రోడ్డు మార్గం మరమ్మత్తుల పనులను, అంబేద్కర్‌నగర్ సమీపంలో బస్ షెల్టర్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మిస్తున్న పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణ పనులను, కరాస హిందూ- ముస్లిం - క్రైస్తవ శ్మశాన వాటికలో అభివృద్ధి పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ, మోడల్ వార్డులా తయారుచేసేందుకు మిగిలి ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఇ ఏడుకొండలు, బాలకృష్ణ, సచివాలయ సెక్రటరీ అనూప్, వార్డు పారిశుధ్య అధికారి సి.హెచ్.వి.సురేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గీతంలో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

గీతంలో పండగ వాతావరణం

ప్రజాశక్తి-మధురవాడ : ఓనమ్‌తో పాటు శ్రావణ మాసం, శ్రీకృష్ణజన్మాష్టమి తదితర పండుగుల ప్రారంభంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వివిధ రాష్ట్రాల విద్యార్థులు ఆయా పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యాన సోమవారం సంప్రదాయ వేషధారణలో విద్యార్థులు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. సంస్కృతి కల్చరల్ క్లబ్ ఆధ్వర్యాన అక్షయపాత్ర సంస్థతో కలిసి శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకను నిర్వహించారు. అక్షయ పాత్ర జనరల్ మేనేజర్ అంబరీస్ ప్రభు, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ అమిత్‌భద్ర కల్చరల్ క్లబ్ ఛైర్‌పర్సన్ డాక్టర్ షేక్ షంషుద్దీన్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మహాభారతంలో అర్జునుడికి గీతోపదేశం చేసిన శ్రీకృష్ణుని తత్వాన్ని ప్రతిఒక్కరూ అర్థంచేసుకోవాలని సూచించారు. వక్తిత్వ వికాసం, పరోపకారంతో జీవించడం, మానవ ధర్మం, లక్ష్యాన్ని చేరడానికి అంకిత భావంతో చేయాల్సిన కృషి, జయాపజయాలను సమానంగా స్వీకరించడం గురించి శ్రీకృష్ణుడు తెలియజెప్పాడని పేర్కొన్నారు. గీతోపదేశం నుంచి మేనేజ్‌మెంట్ సూత్రాలను గ్రహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి బహుమతులు అందించారు.

ఇళ్ల సమస్యలపై వినతి

ప్రజాశక్తి-గోపాలపట్నం : జివిఎంసి 91, 92 వార్డులలో ఇళ్ల పట్టాల సమస్యలపై కలెక్టర్‌కు జివిఎంసి కో-ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరావు వినతిపత్రం అందించారు. 92వ వార్డులోని కంపరపాలెం, మేఘాద్రిగడ్డ, పద్మనాభనగర్ గ్రామాలు 40 సంవత్సరాల క్రితం నిర్వాసితుల కాలనీలుగా ఏర్పాటుచేసి ఇళ్ల పట్టాలు ఇచ్చారని, కంపరపాలెం సర్వే నెంబర్లు 70, 71, 73, పద్మనాభనగర్ సర్వే నెంబర్లు 76, 76 ఎ, ఎస్సీ, బీసీ కాలనీ సర్వేనెంబర్ 84, భాజీ జంక్షన్ 91వ వార్డు సర్వేనెంబర్ 47లో ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని, ఇటీవల జగనన్న గృహ పథకం ద్వారా రూ.10కే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించినా సచివాలయ, రెవెన్యూ సిబ్బంది పలు కారణాలు చూపి అభ్యంతరాలు పెడుతున్నారని వివరించారు. వెంకటాపురం, గోపాలపట్నం రెవెన్యూ సింహాచలం దేవస్థానం పరిధిలో ఉందని, 22 ఎ కింద ఉన్నాయని అభ్యంతరం చెబుతున్నారని తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 92వ వార్డు అధ్యక్షులు జి.అప్పలస్వామినాయుడు, కంపర కోటేశ్వరరావు, కంపర రామకృష్ణ, రాపర్తి అప్పారావు, కంచిపాటి నాగరాజు, గొడ్డు నాగరాజు పాల్గొన్నారు.

తెలుగు భాషను ప్రోత్సహించాలి

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-సీతమ్మధార : ప్రతి ఒక్కరూ తెలుగు భాషను ప్రేమించి, ప్రోత్సహించాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు కోరారు. విశాఖ పౌర గ్రంథాలయంలో తెలుగు దండు ఆధ్వర్యాన సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పరవస్తు సూరి రచించిన 'తెలుగుభేరి' పుస్తకాన్ని వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగు భాషలో పద్యాలు, సాహిత్యం, గేయాలకు చాలా ప్రాముఖ్యత ఉందన్నారు. తెలుగు పద్యం ఎంతో సుందరమైనదన్నారు. తెలుగు భాషలో ప్రచురించిన పద్యాలు చదవడం వల్ల జ్ఞాపకశక్తి, భాషా పరిజ్ఞానం మరింత పెరుగుతుందని తెలిపారు. మాతృభాషను విద్యాభ్యాసంలోనే పెంపొందించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలన్నారు. ఎనిమిదో తరగతి వరకు మాతృభాషలో విద్యాభ్యాసం ఉండాలని అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ప్రభుత్వాలు మాతృభాషపై నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నాయని పేర్కొన్నారు. ఇతర దేశాలలో మాతృభాషను ముందు ప్రోత్సహించి తర్వాత పరభాషకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. మాతృభాషకు ప్రాధాన్యత లేకపోతే పత్రికలు, టీవీ చానళ్లు కనుమరుగయ్యే ప్రమాదముందని పేర్కొన్నారు. మాతృభాషను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రసార సాధనాలపై ఉందన్నారు. తెలుగుభేరి పుస్తక రచయిత పరవస్తు సూరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయనిర్మల్ కంపెనీ అధినేత సూరపనేని విజయ్‌కుమార్, శ్రీ విశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక పీఠం ప్రతినిధి డాక్టర్ ఉమర్ ఆలీషా, పలువురు కవులు, రచయితలు పాల్గొన్నారు.

తెలుగు భేరి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వెంకయ్యనాయుడు తదితరులు

సిఎం కోర్టుకు హాజరుకావాలి

విదసం డిమాండ్

ప్రజాశక్తి-సీతమ్మధార : కోడి కత్తి కేసులో ముఖ్యమంత్రి రాజ్యాంగాన్ని గౌరవించి కోర్టుకు హాజరుకావాలని, లేకుంటే నిరభ్యంతర పత్రం సమర్పించాలని విదసం ఐక్యవేదిక రాష్ట్ర సమితి కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు డిమాండు చేశారు. కోడి కత్తి కేసులో జనపల్లి శ్రీనివాసరావు ఐదేళ్లుగా బెయిల్ రాక రిమాండ్ ఖైదీగా జైల్లో మగ్గుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పాలని డిమాండ్ చేస్తూ సోమవారం అంబేద్కర్ భవన్‌లో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ, హత్య చేసిన వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు దర్జాగా బయట తిరుగుతుంటే అమాయకుడు జనపల్లి శ్రీనివాసరావు ఐదేళ్లుగా జైల్లోనే ఉండాలా అని ప్రశ్నించారు. కుట్ర కోణం లేదని జనపల్లి శ్రీనివాసరావు కోడి కత్తితో జగన్ భుజానికి గాయం చేసినట్లు సిసి పుటేజీలో లేదని సెక్యూరిటీ అధికారి జడ్జి ముందు సాక్ష్యం చెప్పినా కూడా మళ్లీ మళ్లీ దర్యాప్తు కోరడంలో నిందితుడిని శాశ్వతంగా జైల్లో ఉంచాలన్న కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ఐక్యవేదిక ముఖ్య సలహాదారు ఎస్ఆర్ వేమన మాట్లాడుతూ, జనపల్లి శ్రీనివాసరావు బయటకొస్తే అసలు నిజాలు ప్రజలకు తెలిస్తే వైసిపికి తీరని నష్టం వాటిల్లే ప్రమాదముందని ఇలా చేస్తున్నారని అనుమానం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కన్వీనర్లు ఈతల పాక సుజాత, సోడదాసి సుధాకర్, విదసం, భీమ్ సేన వార్, ఎఐఓఆర్ఎఫ్ నాయకులు కోల హరిబాబు, వి.దుర్గారావు, జిసిహెచ్.అప్పలరాజు, కె.ప్రసాదరావు, మచ్చ కోటేశ్వరరావు, షాలిని, పట్టా రమేష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిపై లైంగిక దాడి చేసిన వ్యక్తికి 20 ఏళ్ల జైలు

ప్రజాశక్తి-విశాఖ లీగల్ : ఆరేళ్ల చిన్నారిపై లైంగిక దాడి పాల్పడిన యువకునికి 20 ఏళ్లు జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ నగరంలోని పోక్సో కేసుల విచారణ ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి జి.ఆనందిని తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో మూడు నెలలు సాధారణ శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. బాలికకు ప్రభుత్వం తరపున రూ.4 లక్షలు పరిహారం చెల్లించాలని పేర్కొన్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ అందించిన వివరాల మేరకు.... నిందితుడు లెంకా అప్పలరాజు (25) విశాఖ జిల్లా ఆనందపురం మండలం శొంఠ్యాం గ్రామంలో ఉంటున్నాడు. నిందితునికి మూగ, చెముడు ఉన్నాయి. బాలిక తల్లిదండ్రులు అదే గ్రామంలో ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. ఒక కుమారుడు, ఆరేళ్ల బాలిక ఉన్నారు. నేరం జరిగిన రోజు 2016 మార్చి 23న బాధితురాలు పాఠశాలకు వెళ్లకుండా ఇంటి వద్ద ఉంది. ఆమె తల్లిదండ్రులు సమీపంలోని కోళ్ల పరిశ్రమలో కూలీలుగా పని చేస్తున్నారు. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఇంటి దగ్గర ఒంటరిగా ఉన్న చిన్నారిపై అప్పలరాజు లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక గట్టిగా అరవడంతో పలాయనం చిత్తగించాడు. స్థానిక పెద్దల వద్ద న్యాయం జరగకపోవడంతో మార్చి 31న ఆనందపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులపై ఐపిసి 376(1), పోక్సో చట్టం సెక్షన్ 4 కింద కేసు నమోదు చేసి నేరాభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. కీలకమైన వైద్య నిపుణుల నివేదికను ఇందులో సమర్పించారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -గాజువాక, సీతమ్మధార : జివిఎంసి 65వ వార్డు వాంబే కాలనీలోని షాపింగ్ కాంప్లెక్స్ భవనాన్ని రూ.16 లక్షలతో రెండు సచివాలయాలుగా మార్చేందుకు, సంజీవిగిరి కాలనీలో రూ.10 లక్షలతో ప్రధాన కాలువ నిర్మాణానికి వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడుతో కలిసి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు చేరువచేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను తెచ్చారన్నారు. గతంలో ప్రభుత్వ సేవలు పొందాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంటి ముంగిటకే సేవలందుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసిపి అధ్యక్షుడు మొదలవలస లోకనాథం, నగిశెట్టి శ్రీనివాస్, ఇరోతి గణేష్, జుత్తు లక్ష్మి, మంత్రి మంజుల, సింగంపల్లి దేముడు, పుష్ప, అవంతి, సుందరరావు, గొల్లపల్లి రాంబాబు, ఫణి, విఘ్నేష్, ప్రసాద్, ఒడిశెల ఈశ్వరరావు, అన్నాజీ, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మధార : జివిఎంసి 55వ వార్డు పరిధి తాటిచెట్లపాలెంలో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ కెవిఎన్.శశికళ ఆధ్వర్యాన ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్డులో రూ.56.21 లక్షల జివిఎంసి నిధులతో బిటి రోడ్డు, మేజర్ డ్రెయినేజీలు, సిసి రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి, వైసిపి నాయకులు ఆళ్ల శ్రీనివాస్, అమర్ రెడ్డి, రత్నాకర్, గంగ మహేష్, ఎరంశెట్టి శ్రీను, ఎడ్ల శ్రీనివాసరెడ్డి, ఆళ్ల గోపి, లక్ష్మి, నాగలక్ష్మి, వరలక్ష్మి, నాగ, పద్మప్రియ, బద్రి, జి.శ్రీనివాస్‌రెడ్డి, ధర్మేందరరెడ్డి, దివాకర్‌రెడ్డి, పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-సీతమ్మధార : వైసిపి యువజన విభాగం విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు ఆళ్ళ శివగణేష్ పుట్టినరోజు సందర్భంగా 42వ వార్డులో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు ప్రారంభించారు. రక్తదాన శిబిరం ఏర్పాటుచేసిన యువజన విభాగాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆళ్ళ లీలావతి, కెవిఎన్ శశికళ, ఆళ్ళ శ్రీనివాస్, కెపి.రత్నాకర్, బొడ్డేటి గంగామహేష్, గాలి ప్రసాద్, కాజా, ఎడ్ల శ్రీనివాసరెడ్డి, ఆళ్ళ గోపి, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరెడ్డి, బద్రి, పరదేశి రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌ఎన్, హెచ్‌విలను ఆరోగ్య కేంద్రాలకు మ్యాప్ చేయాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : పిహెచ్‌ఎన్, హెచ్‌విలను గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మ్యాప్ చేయాలని డిఎం అండ్ హెచ్ఓ పి.జగదీశ్వరరావు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఆశ, నోడల్ అధికారుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ, యుపిహెచ్‌సిలో అన్ని ఆరోగ్య యాప్‌లు, ఆశ ప్రోగ్రాం, కంటి వెలుగు, స్కానింగ్ క్యాంప్స్, వ్యాధి నిరోధక టీకాలు, ల్యాబ్ పరికరాలు, మందులు, ఫ్రైడే ఫ్రైడే గురించి ప్రత్యేక సూచనలు చేశారు. ఈ ఆశ లాగిన్స్ ఎన్సీడీ సర్వేపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇహెచ్ఆర్ ఐపి రిజిస్టర్‌ను ప్రతి రోజూ పరిశీలించాలని, గర్భిణీ స్త్రీలను గుర్తించి టిటిడిలు చూడాలని, బెస్ట్ ప్లానింగ్, హై రిస్క్ గర్భిణీలను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్, ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలని చెప్పారు. ఈ సమావేశంలో డిపిహెచ్‌ఎన్ఒ, పలువురు ప్రోగ్రాం అధికారులు, ఎంపిహెచ్ఇఒ అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ప్రజాశక్తి-పద్మనాభం : మండల కాంప్లెక్స్‌లోని వెలుగు కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై విఏఎలు, ఐసిఆర్‌పిఎల్ లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి రాంబాబు హాజరై మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ పొంది గ్రామాల్లోని రైతులకు దానిపై అవగాహన కల్పించాలని కోరారు. ఇచ్చిన విత్తనాలు సద్వినియోగపడేలా చూడాలన్నారు. ప్రకృతి వ్యవసాయం వల్ల మంచి ఆరోగ్యం పొందవచ్చని, దీన్ని ఆచరించాలని కోరారు. వ్యవసాయ, వ్యాపార రంగాల్లో మహిళలు అగ్రగామిగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం ఎ.మోహనరావు, సత్యనారాయణ, ప్రభాకర్ పాల్గొన్నారు.

దద్దరిల్లిన మండల కేంద్రాలు

అధిక ధరలు, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని సిపిఎం డిమాండ్

పద్మనాభం తహశీల్దారు ఆఫీసు ఎదుట బైఠాయించిన దృశ్యం

సబ్బవరం తహశీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న నేతలు

ప్రజాశక్తి - విలేకర్ల యంత్రాంగం

అధిక ధరలపై మండల రెవెన్యూ కార్యాలయాల వద్ద సోమవారం నిరసనలు హోరెత్తాయి. సామాన్యులకు భారంగా ఉన్న నిత్యావసర సరుకులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలని, నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమరభేరి కార్యక్రమంలో భాగంగా తహశీల్దారు కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు.

సబ్బవరం : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించి, తహసీల్దార్ బి.సత్యనారాయణకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పాడ సత్యవతి, వై.సోంబాబు, సుంకర కృష్ణ, మొల్లేటి గౌరీశ్వరరావు పాల్గొన్నారు.

కె.కోటపాడు : స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి తహశీల్దారు కార్యాలయం వరకు సిపిఎం ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించి, అక్కడ ధర్నా చేశారు. తహశీల్దారు రమేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గండి నాయినబాబు, ఎర్ర దేముడు. గాడి ప్రసాదు, వనము సూర్యనారాయణ పాల్గొన్నారు.

దేవరాపల్లి : సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న ఆధ్వర్యాన తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి, తహశీల్దారు ఎం.లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు జె.ఈశ్వరరావు, కే.సన్యాసి, సిహెచ్ చిన్నదేముడు, డి.శంకర్ పాల్గొన్నారు.

కశింకోట : స్థానిక మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యాన నిరసన తెలియజేసి, తహశీల్దార్ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు దాకారపు శ్రీనివాసరావు, డిడి.వరలక్ష్మి, ఆర్.శేషు, ఎన్.అప్పారావు, ఎ.అప్పలరాజు పాల్గొన్నారు.

చోడవరం : సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దారుకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్వీ నాయుడు, రమణ, నాగేశ్వరరావు, గడ్డియ్య, కోటి, ఈశ్వరరావు, నాగరాజు పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఇన్‌ఛార్జి తహశీల్దార్ వినయ్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. సిపిఎం నాయకులు ఆళ్ల మహేశ్వరరావు, వివి శ్రీనివాసరావు, ఎస్.బ్రహ్మాజీ, ఆడారి రాము, కాండ్రేగుల నూక అప్పారావు, టెక్కలి గంగు నాయుడు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించి డిప్యూటీ తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్.రాము, కె.రామ సదాశివరావు, కె.సోమునాయుడు, చోడిపిల్లి అప్పారావు పాల్గొన్నారు.

పరవాడ : పరవాడ తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి డిప్యూటీ తహశీల్దార్ శాంతిభూషనరావుకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వివి.రమణ, పి.మాణిక్యం, పిడి నాయుడు, వి సన్యాసిరావు, పాల్గొన్నారు.

రాంబిల్లి తహశీల్దారు కార్యాలయం ఎదుట...

రాంబిల్లి : స్థానిక మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా నిర్వహించి తహశీల్దార్ భాగ్యవతికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.దేవుడు నాయుడు, సిహెచ్.శివాజీ, ఆర్.రాంబాబు, సిహెచ్.అప్పలరాజు పాల్గొన్నారు.

యలమంచిలి : సిపిఎం జిల్లా నాయకులు తహశీల్దార్ రాణీ అమ్మాజీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు క్రి అప్పారావు, నగిరెడ్డి సత్యనారాయణ, గారబోయిన రాజు, కొఠారు నాగ సత్యనారాయణ పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : సిఐటియు మండల కార్యదర్శి పి సాంబశివరావు ఆధ్వర్యాన సోమవారం స్థానిక తహశీల్దార్‌కు వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు.

నక్కపల్లి : నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ అంబేద్కర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్, నాయకులు ఎం.మహేష్‌బాబు, వి.అప్పారావు, ఎ.అప్పలరాజు, ఆర్.అప్పారావు పాల్గొన్నారు.

చీడికాడ : తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి డిప్యూటీ తహశీల్దార్ రమేష్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు రొంగలి దేముడు నాయుడు, సిహెచ్ శ్రీనివాసరావు, గంట సింహాచలం నాయుడు, కిల్లి చెల్లయ్య, వంతం రాము, కుంభ కన్నబాబు, పాల్గొన్నారు

పరవాడలో...

కోటవురట్ల : తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం నాయకులు ఆందోళన నిర్వహించారు, ఉప తహసిల్దార్ సోమశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటస్వామి, దేవిరాజు పాల్గొన్నారు.

రోలుగుంట : తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఈరెల్లి చిరంజీవి, శివ, అర్జున్, రాము పాల్గొన్నారు.

గొలుగొండ : తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టారు. గ్యాస్ బండ, ఆయిల్ డబ్బా, మోటార్‌సైకిల్‌తో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, రాజు, పండయ్య, సత్తిబాబు, నాగభూషణం పాల్గొన్నారు.

గాజువాక : సిపిఎం గాజువాక జోన్ కమిటీ ఆధ్వర్యాన తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ, చెత్త పన్ను, పెంచిన ఆస్తి పన్ను, కరెంట్ ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు, నాయకులు ఎ.లోకేష్, వై.లక్ష్మణ్, రమణ, ఎన్.రాజేంద్రప్రసాద్, కె.కిరీటం, జె.కోటేశ్వరరావు, శ్రీలక్ష్మి, కె.సంతోషం పాల్గొన్నారు. ధర్నా అనంతరం గాజువాక తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

మెడలో కూరగాయల దండ, నెత్తిన గ్యాస్ బండతో వినూత్న నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సమర భేరి కార్యక్రమంలో భాగంగా సోమవారం అనకాపల్లి ఆర్డీఓ కార్యాలయాల వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, పార్టీ నాయకులు, ఆందోళనకారులు మెడలో కూరగాయల దండలు, నెత్తిన గ్యాస్ బండ పెట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీవో చిన్నికృష్ణకు వినతిపత్రం అందజేశారు. దీనికి ముందు సిపిఎం కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ కేంద్రానికి తలొగ్గి రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని, ఇప్పుడు నెలవారీ పెంపుదలకు సిద్ధపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను జగన్ ప్రభుత్వం, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు వ్యతిరేకించకుండా బిజెపికి భజన చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంటా శ్రీరామ్, ఎ.బాలకృష్ణ, ఆర్.శంకరరావు, అల్లు రాజు, పి.శ్రీనివాసరావు, కె.ఈశ్వరరావు, కె.వరలక్ష్మి, సుభాషిణి, బి.నూకఅప్పారావు, కె.తేలయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం స్టీల్ జోన్ కమిటీ ఆధ్వర్యాన పెదగంట్యాడ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్టీల్ జోన్ కార్యదర్శి శ్రీనివాసరాజు, నాయకులు ఎన్.రామారావు, బైరెడ్డి గురప్ప, ఒవి.రావు, కొవిరి అప్పలరాజు, జె.శ్రీనివాస్, నమ్మి రమణ, పేర్ల మసేను, పాల అప్పలరెడ్డి, పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు.

ములగాడ : సిపిఎం మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యాన ములగాడ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ వీరభద్రరావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు, నాయకులు కె.అన్నపూర్ణ, ఆర్.లక్ష్మణమూర్తి, కె.పెంటారావు, ఆర్.విమల. ఎం.జయలక్ష్మి వై.కల్యాణి బి.మమత, పి.వరలక్ష్మి, పాల్గొన్నారు.

ఆరిలోవ : సిపిఎం మధురవాడ జోన్ కమిటీ ఆధ్వర్యాన చినగదిలి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, మధురవాడ జోన్ నాయకులు డి.అప్పలరాజు, డి.కొండమ్మ, పి.రాజ్‌కుమార్, ఎస్.పైడితల్లి, ఆరిలోవ జోన్ నాయకులు కె.సత్యనారాయణ, డి.నాగరాజు, ఎస్.గౌరి, వి.కాంతం, ఆర్.రవణమ్మ, తులసీరావు, పాల్గొన్నారు.

సీతమ్మధార : సిపిఎం మద్దిలపాలెం, అక్కయ్యపాలెం జోన్ కమిటీల ఆధ్వర్యాన సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ, సామాన్యుడు వాడే కరెంటు నుంచి ఉల్లిపాయల వరకు అన్ని రకాల ధరలు పెంచి భారాలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం తహశీల్దార్‌కు, డిప్యూటీ తహశీల్దార్లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అక్కయ్యపాలెం జోన్ కన్వీనర్ యుఎస్ఎన్.రాజు,

భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-ఆరిలోవ, పద్మనాభం : జివిఎంసి 6వ వార్డు పరిధిలో కొమ్మాది, రేవల్లపాలెం, బక్కన్నపాలెం గ్రామాల్లో పేదలకు పరిహారం ఇవ్వకుండా భూములను బలవంతంగా తీసుకున్నారని, వారికి తక్షణమే న్యాయం చేయాలని సిపిఎం మధురవాడ జోన్ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం చినగదిలి తహశీల్దారు కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అధికారులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, మధురవాడ జోన్ కార్యదర్శి డి.అప్పలరాజు, నాయకులు పి.రాజుకుమార్, డి.కొండమ్మ, కె.పుష్ప, సింహాద్రి, పైడితల్లి, ఎస్.అప్పలరాజు, పిల్ల చిన్నమ్మలు, పిల్ల అప్పలనరసమ్మ, ఎస్.అప్పారావు, కె.గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ పూలింగ్‌కు తీసుకున్న భూములను తిరిగి ఇవ్వాలని పద్మనాభం తహశీల్దార్ కార్యాలయాన్ని సిపిఎం ఆధ్వర్యాన రైతులు ముట్టడించారు. తహశీల్దార్‌ను కార్యాలయంలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. భూములైనా ఇవ్వాలి, లేకుంటే ఇళ్ల పట్టాలైనా ఇవ్వాలని నరసాపురం రైతులు డిమాండ్‌చేశారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తహశీల్దార్‌ను కార్యాలయానికి వెళ్లకుండా అడ్డుకోవడంతో 35 మంది రైతులు, సిపిఎం నాయకులు పోలీసులు అరెస్టు చేసి, తర్వాత విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎన్ మూర్తి, రవ్వ నర్సింగరావు, రైతులు అప్పలనాయుడు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

చినగదిలి తహశీల్దారు ఆఫీసు ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

నాయకులు పి.మణి, కె.కుమారి, కుమార్‌మంగళం, గౌరీష్, లలిత, అప్పలరాజు, చంటి, ప్రియాంక, వెంకటరావు, లక్ష్మీపతి, చలపతి, పాల్గొన్నారు.

గోపాలపట్నం : గోపాలపట్నం తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.పద్మ, గోపాలపట్నం జోన్ కార్యదర్శి బలివాడ వెంకటరావు, కంచరపాలెం జోన్ కార్యదర్శి బి.ఈశ్వరమ్మ, నాయకులు పి.సత్యనారాయణ, ముద్దాడ వరప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు

పెందుర్తి : పెందుర్తి జోన్ కమిటీ ఆధ్వర్యాన తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి జోన్ కార్యదర్శి బి.రమణి, నాయకులు సూర్యప్రకాష్, ఎస్‌వి.అప్పారావు, బి.అనంతలక్ష్మి, కె.శంకరరావు, కె.అప్పలనాయుడు, వెంకటలక్ష్మి, మంగ, పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : మహారాణిపేట తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. పార్టీ నాయకులు వై.రాజు, ఎం.సుబ్బారావు, కె.మణి, టి.నూకరాజు, కె.సంతోష్ కుమార్, కెవిపి.చంద్రమౌళి, కె.నర్సింగరావు, అన్నపూర్ణ, పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో...

కె.కోటపాడులో...

గోపాలపట్నంలో..

చినగదిలిలో...

ప్రారంభిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - కశింకోట : మండలంలోని జి.భీమవరం పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సోమవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా కోటి 40 లక్షల రూపాయలతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్, నాడు-నేడు నిధులతో అభివృద్ధి చేసిన పాఠశాల, ఇంటింటి మంచినీటి కుళాయిలు, సిసి రోడ్లు, డ్రైనేజీలు తదితర పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హనుమంతు వెంకట లక్ష్మణరావు, జడ్పిటిసి దంతులూరు శ్రీధర్‌రాజు, ఎంపిపి కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్, అనకాపల్లి ఎంపిపి గొర్ల సూరిబాబు, ఏపిఐడబ్ల్యుఎ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, కరక సోమునాయుడు, కరణం లోవరాజు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అమూల్ డెయిరీతో అధిక లాభాలు

ప్రజాశక్తి-కె.కోటపాడు : జగనన్న పాలవెల్లి పథకంలో భాగంగా అమూల్ డెయిరీలో పాలు పోసి అధిక లాభాలు పొందాలని ఎంపిపి రెడ్డి జగన్మోహన్ తెలిపారు. స్థానిక పశు వైద్యకేంద్రంలో సోమవారం జిల్లా సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మేలు జాతి పశువుల కొనుగోలుకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను మహిళలకు అందజేస్తున్నట్లు చెప్పారు. ఐదు సంవత్సరాలలోపు తీర్చుకునే విధంగా ప్రతి మహిళకు లక్ష నుండి లక్ష 50 వేల రూపాయల వరకు రుణం ఇస్తున్నట్లు తెలిపారు. పశువైద్య సహాయ సంచాలకులు జి బైరాగి మాట్లాడుతూ 60 శాతం సబ్సిడీపై సంపూర్ణ మిశ్రమ దాణా అందిస్తామన్నారు. రూ.30 వేలు విలువ చేసే ప్రతి పశువుకు కేవలం రూ.400తో పశుబీమా కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో డిసిసిబి బ్యాంకు ప్రతినిధులు నరేష్ , చిన ఈశ్వరరావు, వెలుగు ఏపిఎం వెంకటలక్ష్మి, 150 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

వర్షంతో హర్షం

ప్రజాశక్తి - బుచ్చెయ్యపేట : మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఓ మోస్తారు వర్షం కురిసింది. వడ్డాది చిన్నప్పన్నపాలెం, దిబిడి, బుచ్చెయ్యపేట కందిపూడి తదితర గ్రామాల్లో వర్షం కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత మూడు రోజులుగా వాతావరణం చల్లగా ఉండి చెదురు మదురుగా చినుకులు పడుతుండడంతో వెరువు ఆధారంగా ఉన్నటువంటి పొలాల గల రైతులు దమ్ములు చేస్తున్నారు.

అంబేద్కర్, వంగవీటి విగ్రహాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చెయ్యపేట మండలం లోపూడి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్, కాపు నేత వంగవీటి మోహన రంగా విగ్రహాలను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర తెలంగాణ రాధా రంగ మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పన్నాస పూర్ణచంద్రరావు, ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు, మాలమహానాడు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మంచా నాగమల్లేశ్వరి, జనసేన చోడవరం నియోజకవర్గం ఇన్‌ఛార్జి పివిఎస్ఎన్ రాజు, వైసిపి వడ్డాది టౌన్ ప్రెసిడెంట్ దొండా నారాయణ మూర్తి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దేముడు, జనసేన నాయకులు జెర్రిపోతుల నానాజీ, లోపూడి ఉపసర్పంచ్ చప్పా చిట్టిబాబు, మాజీ సర్పంచ్ శిరిగిరిశెట్టి నానాజీ, ట్రస్ట్ అనకాపల్లి అధ్యక్షుడు సురేష్, చోడవరం యూత్ ట్రస్ట్ అధ్యక్షుడు వడిగొండ సూర్యచంద్రరావు, లోపూడి యూత్ ఐకాన్స్ సభ్యులు పాల్గొన్నారు.



అతిథులను సత్కరిస్తున్న దృశ్యం

చిరస్మరణీయుడు కొణతాల రామలింగ స్వామి

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వెంకయ్యనాయుడు తదితరులు

ప్రజాశక్తి -అనకాపల్లి

వ్యవసాయ రంగంలో రైతులకు ఎంతో ఉపయుక్తమైన పరిశోధనలు చేసి, వారిలో అవగాహన చైతన్యం కలిగించిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త కొణతాల రామలింగ స్వామి చిరస్మరణీయుడని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. సోమవారం విశాఖ పోర్టు ట్రస్ట్ అతిథి గృహంలో కొణతాల రామలింగస్వామిని స్మరిస్తూ ఆయన జ్ఞాపకాలతో వెలువరించిన 'మా స్మృతిలో మీ జ్ఞాపకాలు' పుస్తకాన్ని వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. కొణతాల రామలింగ స్వామి కుటుంబ సభ్యులు, ఇతర ఆత్మీయుల సమక్షంలో జరిగిన ఈ పుస్తకావిష్కరణ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ రామలింగ స్వామి అనకాపల్లి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా ఎంతో సమర్థంగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు. ప్రధాన శాస్త్రవేత్తగా రైతులకు ఉపయుక్తమైన ఎన్నో పరిశోధనలు చేశారని చెప్పారు. ముఖ్యంగా చెరకు నేలల్లో పోషణ, సాగునీటి నాణ్యత, సాగునీటి యాజమాన్యంపై చేసిన పరిశోధనలు రైతులకు ఎంతో మేలు చేశాయన్నారు. మొత్తం 120 వరకు పరిశోధన పత్రాలు సమర్పించారని, వివిధ జాతీయ, అంతర్జాతీయ పరిశోధన పత్రికల్లో అవి ప్రచురితమవడం విశేషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్, డాక్టర్ కొణతాల రామలింగస్వామి స్వామి మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు కొణతాల లక్ష్మీపార్వతి, యల్లపు సూర్య అప్పారావు, పెంటకోట ఉమామహేశ్వరరావు, మళ్ల సూర్య అప్పారావు, కాండ్రేగుల సత్యనారాయణ, బేతాళం శేష సాయి, నయి శెట్టి సత్తిబాబు, కొణతాల కుమార్, పలమరశెట్టి చంద్రరావు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'తో యువతకు ప్రోత్సాహం

జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి

ప్రజాశక్తి-అనకాపల్లి

అక్టోబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమం ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించాలని జాయింట్ కలెక్టర్ జాహ్నవి పిలుపునిచ్చారు. సోమవారం నిర్వహించిన వెబెక్స్ ద్వారా ఆమె మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర విజయవంతం చేయాలని అధికారులను కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబరు 2వ తేదీ నుండి నవంబర్ 8వ తేదీ వరకు నిర్వహించే వివిధ ఆటల పోటీలలో ఎక్కువ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేటట్లు చూడాలన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జరిగే పోటీలలో 5 అంశాలు ఉంటాయన్నారు. క్రికెట్, వాలీబాల్, కబాడీ, కోకో, బ్యాడ్మింటన్ ఆటలు, యోగా, టెన్నికాయిట్, మారథాన్, బ్యాడ్మింటన్‌తో పాటు ఆయా ప్రాంతాలలో ఉండే సాంప్రదాయ ఆటలను కూడా చేర్చాలని సూచించారు. 15 సంవత్సరాలు నిండిన వారంతా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చన్నారు. కార్యక్రమానికి అవసరమైన ఆట స్థలాలు, సామాగ్రి రిఫ్రెష్మెంట్స్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజులవాణి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, పౌర సరఫరాల అధికారి కెవిఎల్ ఎన్ మూర్తి, జిఎం డిఐసి శ్రీధర్, క్రీడా శాఖ చీఫ్ కోచ్ ఎల్‌వి. రమణ, ఎంపిడీవోలు, మండలాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెసి జాహ్నవి

స్పందనకు 270 అర్జీలు

ప్రజాశక్తి-అనకాపల్లి : స్పందన కార్యక్రమంలో దాఖలయ్యే దరఖాస్తులు, ఫిర్యాదులకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనకు 270 అర్జీలు అందాయి. ఆయన ప్రజల నుండి ఆ దరఖాస్తులను స్వీకరించారు. అర్జీదారులు అడిగిన విషయాలను స్పష్టంగా వివరంగా తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, డిఆర్‌ఓ ఎస్.డి.అనిత అర్జీలు స్వీకరించారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి, డిఆర్ఒ తదితరులు

ఎస్పీ కార్యాలయంలో 35

జిల్లా ఎస్పి కార్యాలయంలో స్పందన కార్యక్రమానికి 35 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని ఎస్‌పి మురళీకృష్ణ స్వీకరించారు. ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు తదితర ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సత్యనారాయణ రావు, డిపిటిసి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, ఎస్సై డి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా కాయల మురళి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - కశింకోట : టిడిపి కశింకోట మండల అధ్యక్షుడు కాయలు మురళి జన్మదిన వేడుకలు మండలంలోని తాళ్ళపాలెం టిడిపి పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంబర్భంగా పేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, నాయకులు మళ్ళ సురేంద్ర, ప్రగడ నాగేశ్వరరావు, వేగి గోపికృష్ణ, సిద్ధిరెడ్డి శ్రీను, ఉగ్గిని రమణమూర్తి, కర్రి దుర్గనాయుడు, చిదిరెడ్డి సూర్యనారాయణ పాల్గొన్నారు

బీమా సొమ్ము అందజేస్తున్న సర్పంచ్ బూరె బాబూరావు

మృతుని కుటుంబానికి బీమా సొమ్ము అందజేత

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని బోయిల కింతాడ గ్రామంలో మోపాడ తాతారావు సాధారణ మరణం చెందడంతో వైఎస్ఆర్ భీమా పథకం కింద అంత్యక్రియలు ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10 వేలను తాతారావు భార్య మోపాడ శ్యామలకు గ్రామ సర్పంచ్ బూరె బాబురావు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయిలకింతాడ గ్రామ పాలసంఘం అధ్యక్షులు అన్నం సాంబమూర్తి, దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాము, గ్రామ పంచాయతీ కార్యదర్శి జామి అప్పారావు, గ్రామ సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ పరుశు రాం ,వెల్ఫేర్ అసిస్టెంట్ సత్యనారాయణ, నాయకులు స్వయంవరపు దేముడు, మోపాడ కన్నారావు పాల్గొన్నారు.

రాయితీపై గడ్డి కోత మిషన్లు

ప్రజాశక్తి-అనకాపల్లి : జగనన్న పాలవెల్లువ మహిళ రైతు ఆడారి వెంకటలక్ష్మికి రాయితీపై మంజూరైన గడ్డి కోత మిషన్‌ను ఆదివారం తుమ్మపాల గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డి కోత 2హెచ్‌పి మోటార్ సింగిల్ ఫేజ్ ఫుల్ కాస్ట్ రూ.33,970 కాగా, రాయితీపై రూ.20,382కు అందిస్తున్నట్లు చెప్పారు.

ఆర్థిక సహకారం అందించాలని

ఈడుపు బళ్ల కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - యలమంచిలి : రాష్ట్ర ప్రభుత్వం ఆటోడ్రైవర్లు, రజక, బార్బర్ వృత్తిదార్లకు అందిస్తున్న రూ.10వేలు ఆర్థిక సాయం తమకు అందించాలని మున్సిపాలిటీలోని ఈడుపు బళ్ల కార్మికులు సోమవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహశీల్దారు రాణీ అమ్మాజీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము రిక్షాకార్మికులుగా జీవితాలు మొదలు పెట్టినా పూట గడవక ఈడుపు బళ్లతో జీవనం సాగిస్తున్నామని తెలిపారు. గొడౌన్ల నుంచి షాపులకు అవసరమైన వస్తువులు, షాపులనుంచి గృహావసర సరుకులు రవాణా చేయడం తమ ప్రధానవృత్తిగా కొనసాగిస్తూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఇలా ఈడుపు బళ్ల కార్మికులందరూ మున్సిపాలిటీలో 50 మంది ఉన్నారని, అందరూ ఎస్సీ, బీసీ కులాలకు చెందిన వారని,తమకు సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దిగుమర్తి అప్పారావు, సి.హెచ్.నాగేశ్వరరావు, ఇ.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

యువగళానికి మద్దతుగా ర్యాలీ

ప్రజాశక్తి -అచ్యుతాపురం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అచ్యుతాపురంలో సోమవారం టిడిపి ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక పార్టీ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల జంక్షన్ మీదుగా ఎస్‌కేఆర్ ఫంక్షన్ హాల్ వరకు సాగింది. అనంతరం స్థానిక ఎస్‌కేఆర్ ఫంక్షన్ హాల్‌లో బాబు సొరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే అంశంపై నియోజకవర్గస్థాయి కార్యకర్తలకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, నియోజవర్గ పరిశీలకులు బొండా జగన్, నాయకులు ధూళి రంగనాయకులు, జనపరెడ్డి నరసింహారావు, వసంతవాడ దిన్ బాబు, గొర్లి నానాజీ, ఇత్తంశెట్టి రాజు, దొడ్డి శ్రీనివాసరావు, కొలుకులూరి విజయబాబు, దాడి ముసలి నాయుడు, కొటారు సాంబశివ, నిరుకుండ నర్సింగరావు, రాజాన సూర్య నాగేశ్వరరావు, కాండ్రకోట చిరంజీవి, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, ఆడారి ఆదిమూర్తి, చోడపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నేతలు, కార్యకర్తలు

ఘనంగా అయ్యన్న జన్మదిన వేడుకలు

అయ్యన్న దంపతులను సన్మానిస్తున్న నేతలు

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు జన్మదిన వేడుకలు ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ల సురేంద్రలు అయ్యన్నపాత్రుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 440 మంది రక్తదానం చేసారు. టిడిపి యువ నాయకులు, అయ్యన్న తనయులు చింతకాయల విజయ్, చింతకాయల రాజేష్‌లు మాట్లాడుతూ, రక్తదానం చేసిన యువత, అభిమానులు, టిడిపి శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ల సురేంద్ర, బిఎన్ఎంజి, జోగినాయుడు, త్రినాథ్, పచ్చికూర రాము, బొడ్డపు ప్రసాద్, పలవరపు గణేష్, అక్కురాయుడు, పైలా గోపి, నూకరాజు తిప్పాన అప్పారావు, వెంకట్, విన్నినాయుడు, శ్రీనాథ్, మణికంఠ సూరిబాబు, వేగి కష్ణ అప్పలరాజు, ఇతర నేతలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ నాగ జగదీశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు.

కోటవురట్ల:మండల కేంద్రంలో సోమవారం అయ్యన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు జానకి శ్రీను ఆధ్వర్యంలో ఆయన స్వగృహం వద్ద కేకు కట్ చేసి పంచారు. అనంతరం అయ్యన్నకు శుభాకాంక్షలు తెలిపేందుకు నర్సీపట్నం బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ సూర్యారావు, కొడవటిపూడి ఎంపిటిసి సూర్యప్రకాష్, బోదపాలెం మాజీ సర్పంచ్ సత్యం బాబు, వెచలపు భాస్కరరావు, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కసిరెడ్డి ఏసు, జానకి హరి, సుంకర బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్లలో..

ప్రజాశక్తి- కె.కోటపాడు : మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పుట్టినరోజు సందర్భంగా టిడిపి మాడుగుల నియోజకవర్గం సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు సోమవారం నర్సీపట్నం అయ్యన్న ఇంటికి వెళ్లి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

కశింకోట : టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడును సోమవారం తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొంతిని శ్రీనివాసరావు కలిసి శాలువతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నైయినంశెట్టి రమణారావు, మాజీ సర్పంచ్ కర్రి దుర్గునాయుడు, జెర్రిపోతుల నూకునాయుడు, గొబ్బూరు పాలసంఘం అధ్యక్షులు పప్పల అప్పారావు, నారిపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ పద్మరేఖ, టీచర్ రాధ

పోషకాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి-వడ్డాది:బుచ్చయ్యపేట మండలం మంగళాపురం అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు సోమవారం నిర్వహించారు. పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా సరంచ్, అంగన్‌వాడి టీచర్ మాట్లాడుతూ, పౌష్టికాహారం తీసుకోవడంతో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ రేఖ, ఎఎన్ఎం రమణమ్మ, ఎంఎల్‌హెచ్‌పి రేవతి, మహిళా పోలీస్ మహాలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త కెవిఎస్ రాధ, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

పిడుగుపడి యువకుడు మృతి

ప్రజాశక్తి-గొలుగొండ:పిడుగుపడి యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం గొలుగొండ మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని జోగుంపేట గ్రామానికి చెందిన సూదివరపు జయంత్(23), గాది త్రినాథ్ (30) అనే ఇద్దరు యువకులు పొలంలో నీరు కట్టడం కోసం వెళ్లారు. ఇంతలో వర్షం కురవడంతో వారి ఇరువురు చింత చెట్టు కిందకు వెళ్లారు. అకస్మాత్తుగా పిడుగుపడి సూదివరపు జయంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకొని సంఘటనా స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. తనకున్న ఇద్దరు కుమారులలో చిన్న కుమారుడు డిప్లమో పూర్తి చేశాడని, తన స్నేహితుడికి తోడుగా పొలానికి వెళ్లి పిడుగుపాటుకు మృతి చెందాడని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. గాయాలపాలైన మరో యువకుడు గాది త్రినాథ్‌ను నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

జయంత్(ఫైల్)

విశ్వకర్మ పథకాన్ని వినియోగించుకోవాలి

వెలుగు ఏపిఎం రమణకుమారి

ప్రజాశక్తి -కోటవురట్ల:గ్రామీణ ప్రాంత ప్రజలు విశ్వకర్మ యువజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏపీఎం రమణకుమారి కోరారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. వడ్రంగి, బంగారం, టైలరింగ్, పూలదండలు, బుట్టలు, వంటి పనులు చెప్పులు కుట్టేవారు సహా మూడు లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉందన్నారు. 18 సంవత్సరాల నిండిన స్త్రీ, పురుషులు ఈ స్కీము పొందేందుకు అర్హులన్నారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు, వివరాలకు వెలుగు కార్యాలయం, విఓఎలను సంప్రదించాలని ఈ సందర్భంగా తెలిపారు.

నీటి సరఫరా ఇంజినీరుగా గీతాంజలి

ప్రజాశక్తి-కోటఉరట్ల:మండల గ్రామీణ తాగునీటి సరఫరా ఇంజనీరుగా గీతాంజలి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె నక్కపల్లి నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన కరుణ నక్కపల్లికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా గీతాంజలి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న పనులు వేగవంతం చేసేందుకు చర్యలు చేపడతామన్నారు.

ధ్రువీకరణ పత్రం ఇస్తున్న ఆర్వో

ఉప సర్పంచ్‌గా నాయుడు నానాజీ

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలోని చినదొడ్డిగల్లు పంచాయతీ ఉప సర్పంచ్ గా నాయుడు నానాజీ ఎన్నికైనట్లు అధికారులు వెల్లడించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఉప ఎన్నికల్లో 1వ వార్డు మెంబర్‌గా నాయుడు నానాజీ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం ఆర్వో వెంకటనారాయణ పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించారు. నాయుడు నానాజీ ఉప సర్పంచ్ గా ఎన్నిక కావడంతో ఆయనకు అధికారులు ధ్రువీకరణ పత్రం అందజేసారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ సీతారామరాజు ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:బెజవాడ బార్ అసోసియేషన్‌కి చెందిన న్యాయవాది తగరం కృష్ణబాబు పై వీరవల్లి పోలీసులు పెట్టిన అక్రమ కేసును నిరసిస్తూ సోమవారం నర్సీపట్నంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సంద్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రావాడ సత్యనారాయణ మాట్లాడుతూ, పోలీసులు పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. న్యాయ వాదుల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సెక్రటరీ లోకా లోవరాజు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న న్యాయవాదులు

పేదల అభ్యున్నతికి పథకాలు

ప్రజాశక్తి-యస్.రాయవరం:మండల కేంద్ర పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే గొల్ల బాబురావు చేతుల మీదుగా కొత్తగా మంజూరైన 467 పెన్షన్లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బాబురావు మాట్లాడుతూ, సిఎం జగన్ ఎన్నో పథకాల ప్రవేశపెట్టి పేదలను ఆదుకుం టున్నారన్నారు. ఒకటో తేదీ రాగానే తలుపు తట్టి పెన్షన్ ఇచ్చిన ఘనత వైస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోన లోవలక్ష్మి, జడ్పిటిసి కాకర దేవి, వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, ఎంపీడీవో శ్రీరామచంద్రమూర్తి, వి.ఓ అర్డి సత్యనారాయణ, వెలుగు ఏపీఎం శివప్రసాద్, గ్రామ సర్పంచ్ భూపతి అప్పారావు, వైసిపి నాయకులు,శ్రీ పతి రాజు, తిమ్మాపురం సర్పంచ్ కర్రి సత్యనారాయణ, ఆదిమూర్తి, శ్రీను, ఉప్పరపల్లి సర్పంచ్ శ్రీరాములు గుడివాడ సర్పంచ్ శ్రీను, వెంకటాపురం సర్పంచ్ సత్యం, ఎంపిటిసి సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పింఛను ఇస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

సన్యాసిపాత్రుడు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:చింతకాయల సన్యాసిపాత్రుడు జన్మదినం సందర్భంగా ఇంటి వద్ద నాయకులు, కార్యకర్తలు అభిమానులతో కోలహలంగా మారింది. సన్యాసిపాత్రుడు అభిమానులు, నాయకుల మధ్య భారీ కేక్ కటింగ్ చేశారు. సన్యాసిపతుడుకు మున్సిపల్ చైర్మన్ బోడపాటి సుబ్బలక్ష్మి, మాజీ చైర్మన్ గుడబండి ఆదిలక్ష్మి, గుడబండి నాగేశ్వరరావు భారీ గజమాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్ద ఎత్తున అభిమానులు సన్యాసిపాత్రుడు జమీలకు శుభాకాంక్షలు తెలిపారు.

సన్యాసిపాత్రుడిని సన్మానిస్తున్న నేతలు

వైస్ ఎంపిపిగా గోవిందరావు

ప్రజాశక్తి-యస్.రాయవరం:మండల వైస్ ఎంపిపిగా ఎంపిటిసి సభ్యుడు బొలిశెట్టి గోవిందరావు ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. సోమవారం మండల పరిషత్ సమావేశమందిరంల వైస్ ఎంపిపి ఎన్నికకు జరిగిన ప్రత్యేక సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవంగా గోవిందరావు అభ్యర్థిత్వాన్ని బల పరచడంతో ఎంపిక లాంఛనంగా జరిగింది. మండలంలో ఇటీవల ఎంపీపీ పదవి ఖాళీ కావడంతో వైస్ ఎంపీపీగా ఉన్న కోన లోవలక్ష్మి ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు. దీంతో వైస్ ఎంపిపి పదవి గత కొన్నిరోజులుగా ఖాళీగా ఉంది. పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆధ్వర్యంలో నాయకుల అంగీకారంతో ఏకగ్రీవంగా గోవిందరావును ఎన్నుకున్నారు.

సన్మానిస్తున్న ఎమ్మెల్యే

ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి

-శ్రీ ప్రకాష్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ నరేంద్ర బాబు

-ఘనంగా గురు పూజోత్సవ వేడుకలు

ప్రజాశక్తి -పాయకరావుపేట:శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలలో గురు పూజోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా శ్రీ ప్రకాష్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కంటిపూడి నరేంద్ర బాబు, ఆ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సి. హెచ్.విజయ్ ప్రకాష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ వేడుకలు రెండు రోజుల పాటు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల తుని, పాయకరావుపేట, అన్నవరం శాఖల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల మధ్య సీనియర్ ప్రిన్సిపల్ ఎం.వి.వి.ఎస్. మూర్తి మోడరేటర్‌గా నిర్వహించిన చర్చావేదిక నిర్వహించారు. ఉపాధ్యాయుల బోధన ద్వారా విద్యార్థి అభ్యసన సులభతరమా లేక సహచర విద్యార్థుల ద్వారా నేర్చుకొనడం సులభతరమా అనే అంశం పై జరిగిన చర్చా వేదిక లో ఉపాధ్యాయులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ముఖ్య అతిథి శ్రీ ప్రకాష్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కంటిపూడి నరేంద్ర బాబు మాట్లాడుతూ, ఉపాధ్యాయులంతా కాలానుగుణంగా తమ జ్ఞాన సముపార్జన ను మెరుగు పరచుకొనే దిశగా అడుగులు వేయాలన్నారు. విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యార్థుల ఉన్నత స్థితికి చేరుకోవడానికి తరగతి గదిలో జరిగే బోధనతో పాటుగా, వివిధ పోటీ పరీక్షలకు వారిని సన్నద్ధం చేయగలిగినపుడు వారు వారి లక్ష్యాన్ని త్వరితగతిని చేరుకోగలరని ఆయన తెలిపారు. అనంతరం బృందగానం, నాటికల పోటీలు నిర్వహించారు. వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల వివిధ శాఖల ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలన చేస్తున్న విజయ్‌ప్రకాష్

ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

పొట్నూరు మురళీమోహనరావు

రమణి

అన్నపూర్ణ

ప్రజాశక్తి-యంత్రాంగం

వడ్డాది :బుచ్చయ్యపేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ ప్రత్యేక అధికారి కోసూరి అన్నపూర్ణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు. ఈ నెల 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విశాఖలోని ఆంధ్ర యూనివర్సిటీలో ఈ అవార్డు అందుకోబోతున్నట్లు ఆమె తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన అన్నపూర్ణను కేజీబీవీ సిబ్బంది, స్థానిక నాయకులు, ఎంఈఓ కాశి విశ్వేశ్వరరావు తదితరులు అభినందించారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా రమణి

చోడవరం : చోడవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్)లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పివి.రమణి అనకాపల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. క్రమశిక్షణ, అకుంఠిత దీక్ష, నిత్య విద్యార్థి లక్షణాలు కలిగిన రమణికి అవార్డు రావడంతో చోడవరం మండల విద్యాశాఖాధికారులు జయలక్ష్మి, సింహాచలం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, సిఆర్‌పి నాయుడు అబినందించారు.

తగరపువలస: విశాఖ జిల్లా చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొట్నూరు మురళీ మోహనరావుకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కింది. మురళీ మోహనరావును అవార్డుకు ఎంపిక చేయడంపై పలువురు ఉపాధ్యాయులు హర్షం వెలిబుచ్చారు

1982 నవంబర్ 10న బుచ్చయ్యపేట మండలం, మల్లాంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జిటి ఉపాధ్యాయునిగా బాధ్యతలు చేపట్టారు. 1992లో నాతవరం మండలం, గునుపూడి జెడ్పీ హైస్కూల్‌లో గణిత శాస్త్ర ఉపాధ్యాయునిగా ఉద్యోగోన్నతి లభించింది. 2009లో భీమిలి మండలం, లక్ష్మీ పురం జెడ్పీ హైస్కూల్‌కు హెచ్‌ఎంగా ఉద్యోగోన్నతిపై బదిలీపై వచ్చారు. 2015 నవంబర్‌లో చిట్టివలస జెడ్పీ హైస్కూల్‌కు బదిలీపై వచ్చి ఇక్కడనే కొనసాగుతున్నారు.

నక్కపల్లి :

సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని పురష్కరించుకుని జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు గాను మండలం నుండి నలుగురు ఉపాధ్యాయులు ఎంపికయినట్లు ఎంఈఓ కె.నరేష్ తెలిపారు.ఆంగ్ల మాధ్యమంలో ఆన్లైన్‌లో పరీక్ష రాసి, ప్రతిభ కనబరచడంతో చుక్కలవాని లక్ష్మీ పురం హెచ్ ఎమ్ సత్యనారాయణ, ఉపమాక పంచాయతీ శివారు మనబాలవానిపాలెం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు చొక్కా అప్పలరాజు, నక్కపల్లి హైస్కూల్ సోషల్ ఉపాధ్యాయురాలు సి.హెచ్. భవాణి, గణిత ఉపాధ్యాయురాలు బి.వనజ లు ఎంపికైనట్లు ఎంఈఓ తెలిపారు.

అప్పలరాజు

వనజ

సత్యనారాయణ

భవాని

9న లోక్ అదాలత్

ప్రజాశక్తి - యలమంచిలి : వివిధ కారణాలతో న్యాయం కోసం కోర్టుల తలుపు తట్టే కక్షిదారులంతా ప్రశాంతంగా ఆలోచించి రాజీ మార్గానికి రాగలిగితే చట్టపరమైన పరిష్కారం లభిస్తుందని మండల న్యాయసేవాసంస్థ అధికారి ఎ.సాయికుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9న శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నామని, యలమంచిలి కోర్టుల్లో కేసులున్న కక్షిదారులు హాజరై రాజీ పడాల్సిందిగా మనవి చేశారు. పెండింగ్‌లోని సివిల్, క్రిమినల్, బ్యాంకు అప్పుకేసులు, టెలిఫోన్ బకాయి, ఇంటిపన్ను బకాయి చట్ట పరిధిలో రాజీ పడడానికి ఈ లోక్ అదాలత్ రాజమార్గమని సూచించారు. కక్షిదారులు తోడ్పడాలన్నారు.